# తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి

పర్యావరణ భవన్, ఎ3, ఇండస్ట్రియల్ ఎస్టేట్ ,సనత్ నగర్, హైదరాబాద్ - 500 018
ఫోన్ : 040 - 23887500, ఫాక్స్ - 23887510
www.tspcb.cgg.gov.in

## పత్రికా ప్రకటన

కోవిడ్ - 19 (కరోనా వైరస్ సోకిన) రోగులు / అనుమానితులకు సంబంధించిన జీవ వైద్య వ్యర్థాల సేకరణ, నిర్వహణ, రవాణా, శుద్ధి ప్రక్రియలు, నిర్మూలన విషయంలో ఈ కింద నిర్దేశించిన విధివిధానాలను / మార్గదర్శకాలను అనుసరించవలసిందిగా - అన్ని ఆరోగ్య సంరక్షణ కేంద్రాలు (హెచ్.సి.ఎఫ్‌లు), ఉమ్మడి జీవ -వైద్య వ్యర్థాల నిర్వహణ కేంద్రాలు (సిబిఎండబ్ల్యుటిఎఫ్‌లు), పట్టణ స్థానిక సంస్థలు, సాధారణ ప్రజలను కోరుతున్నాం.

### అనుసరించాల్సినవి :

- వార్డులలో - ప్రత్యేక రంగు గుర్తుగా సూచించిన చెత్తబుట్టలను / సంచులను / కంటైనర్లను ఉంచి - జీవ వైద్య వ్యర్థాల నిర్వహణ (బిఎండబ్ల్యుఎం) నిబంధనలు, 2016 మరియు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సిపిసిబి) మార్గదర్శకాల మేరకు వాటిని వేరు చేసి నిర్వహించాలి.
- కోవిడ్ - 19 ఐసోలేషన్ వార్డులనుండి వ్యర్థాలను సేకరించడానికి రెండు పొరలుగా సంచులను (రెండు సంచులను) ఉపయోగించాలి. సంచులు బరువును తట్టుకోవడానికి, లీకేజిలు జరగకుండా ముందు జాగ్రత్త కోసం ఇలా చేయాలి.
- వాడిన గాగుల్స్, ఫేస్ షీల్డ్, మరకలు, తుపంర్ల నుంచి రక్షించే ఏప్రాన్, ప్లాస్టిక్ కవరాల్, హాజ్మెట్ సూట్, నైట్రిల్ గ్లోవ్స్ వంటి వ్యక్తిగత రక్షణ సామాగ్రిని (పిపిఇలు) ఎర్ర రంగు సంచిలో వేయాలి.
- వాడిన మాస్క్ లను (మూడు పొరలమాస్కులు, ఎన్ - 95 మాస్కు లవంటి వాటితో సహా), హెడ్ - కవర్ / క్యాప్, షూకవర్, డిస్పోజబుల్ లైనెన్ గౌన్, నాన్ - ప్లాస్టిక్ లేదా సెమీ ప్లాస్టిక్ కవర్లను - పసుపు రంగు సంచీలో వేయాలి.
- కోవిడ్ - 19 వార్డులకు సంబంధించిన జీవ వైద్య వ్యర్థాలను తరలించే సంచులు, కంటైనర్లపై - ''కోవిడ్ - 19 వ్యర్థాలు'' - అని పేర్కొనాలి. వీటికి ప్రాధాన్యత ఇచ్చి, వెంటనే తరలించడం కోసం చూడగానే గుర్తు పట్టడానికి వీలుగా ఇలాంటి ఏర్పాటు చేయాలి.

- బిఎండబ్ల్యులో భాగం కాని ఘన వ్యర్థాలను, ఘనవ్యర్థాల నిర్వహణ (ఎస్.డబ్ల్యు.ఎం) నిబంధనలు, 2016 కింద వాటిని నిర్మూలించాలి.
- కోవిడ్ - 19 ఐసొలేషన్ వార్డులనుండి సేకరించిన వ్యర్థాల సమాచారాన్ని - ఆరోగ్య సంరక్షణ కేంద్రాలు, ఉమ్మడి జీవ వైద్య వ్యర్థాల శుద్ధి కేంద్రాలు - వేర్వేరు రికార్డుల్లో నమోదు చేయాలి.
- కోవిడ్ - 19 వ్యర్థాలను తరలించడానికి ప్రత్యేకించినట్లుగా తెలిపే లేబుల్ తోసహా ఉన్న చెత్తబుట్టలు, సంచులు, కంటైనర్లు, ట్రాలీలనే కోవిడ్ - 19 వార్డులలో ఉపయోగించాలి.
- కోవిడ్ - 19 వార్డులకు సంబంధించిన జీవ వైద్య వ్యర్థాలను తరలించే సంచులు, కంటైనర్లు, ట్రాలీల లోపలి, బయటి ఉపరితలాలను 1% సోడియం హైపోక్లోరైట్ ద్రావణంతో రోజూ శుద్ధి చేయాలి.
- కోవిడ్ - 19వార్డులు, ఐసియు వార్డుల ప్రారంభం, నిర్వహణ సమాచారాన్ని రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలికి, ఆ ప్రాంతంలోని ఉమ్మడి జీవ వైద్య వ్యర్థాల శుద్ధి కేంద్రాలకు తెలియపరచాలి.
- జీవ వైద్య వ్యర్థాలను, సాధారణ వ్యర్థాలను తరలించే పారిశుద్ధ్య కార్మికులను విడివిడిగా కేవలం వాటికోసం మాత్రమే వారిని నియోగించాలి.
- క్వారంటైన్ కేంద్రాల నుండి లేదా వైద్య శిబిరాలనుండి జీవ వైద్య వ్యర్థాలను పట్టణ, స్థానిక సంస్థలు (యుఎల్బి) అందచేసే పసుపురంగు సంచులలో (జీవ వైద్య వ్యర్థాలతరలింపునకు అనువైన) విడిగా తరలించాలి.
- క్వారంటైన్ కేంద్రాలు / శిబిరాలలో జీవ వైద్య వ్యర్థాలు పేరుకుంటున్నప్పుడు వాటి నిర్వాహకులు - సిబిఎండబ్ల్యుటిఎఫ్ కేంద్రానికి సమాచారమిచ్చి వాటిని తరలించే సిబ్బందిని పిలిపించుకోవాలి.
- సిబిఎండబ్ల్యుటిఎఫ్ కేంద్రాలనుండి వ్యర్థాల తరలింపుకు వచ్చే సిబ్బందికి తగినన్ని పిపిఇలు (మూడు పొరల మాస్క్ లు, స్ప్లాష్ ప్రూఫ్ ఏప్రాన్ / గౌన్లు, నైట్రీట్ గ్లోవ్స్, గమ్ బూట్స్, గాగుల్స్ తో సహా) సమకూర్చాలి.
- కోవిడ్ - 19 వార్డులనుంచి వ్యర్థాలను తరలించడానికి నిర్దేశించిన ప్రత్యేక వాహనాలకు కోవిడ్ - 19 లేబుల్ ఉంచి ప్రతి ట్రిప్పు ముగిసిన తరువాత సోడియం హైపోక్లొరైట్ లేదా మరేదయినా తగిన క్రిమి సంహారక రసాయనంతో శుద్ధి చేయాలి.
- స్వీయ నిర్బంధంలో ఉన్న కోవిడ్ అనుమానితుల ఇళ్ళనుండీ సేకరించే వ్యర్థాలను పసుపు రంగు సంచులలో స్థానిక సంస్థల అధీకృత చెత్త తరలింపు వ్యక్తుల ద్వారా, పట్టణ స్థానిక మండళ్ళయితే నిర్దేశిత ప్రదేశాల నుండి సిబిఎండబ్ల్యు సిబ్బంది నేరుగా సేకరించాలి.
- స్వీయ నిర్బంధం పాటిస్తున్న గృహాలు లేదా ఇతరత్రా గృహాలనుండి వాడేసిన మాస్కు లు, గ్లోవ్స్ ను సాధారణ చెత్తలాగా నిర్మూలించడానికి ముందు కనీసం 72 గంటలపాటు కాగితపు సంచులలో ఉంచాలి. మాస్కులవంటి వాటిని తిరిగి వాడకుండా ఉండడానికి వీలుగా వాటిని ముక్కలుగా కత్తిరించాలి.
- కోవిడ్ - 19 సోకినివారినుండి శాంపుళ్ళను సేకరించే కేంద్రాలు, ప్రయోగశాలలు వాటిని పరీక్షించడానికి ముందు వాటిని సేకరించడానికి, తరలించడానికి ఉపయోగించే ప్లాస్టిక్ సీసాలను, వాక్యుటైనర్లను,

ఎప్పెన్‌డోర్ఫ్ ట్యూబ్ లను, ప్లాస్టిక్ క్రయోవయల్స్ ను, పిప్పెట్ లను ఉంచడానికి ఎర్ర రంగు సంచులను వాడాలి.

- కరోనా వైరస్ లను నిర్మూలించడం కోసం క్రిమి సంహారకాలతో శుద్ధిని నిర్ధారించుకోవడానికి సాధారణంగా పాటించే పద్ధతులనే ఆరోగ్య సంరక్షణకేంద్రాలు, మురుగు శుద్ధి కేంద్రాల నిర్వాహక సంస్థలు అనుసరించాలి.
- ఆరోగ్య సంరక్షణకేంద్రాలు, ఐసొలేషన్ వార్డులకు సంబంధించిన నీటి, మురుగు శుద్ధి కేంద్రాలను నిర్వాహక సిబ్బంది సాధారణ పరిశుభ్రత జాగ్రత్తలు తీసుకుంటూనే వాటికోసం నిర్దేశించిన వ్యక్తిగత రక్షణ ఏర్పాట్లను (గాగుల్స్, ఫేస్ మాస్క్, కవరాల్స్, గ్లోవ్స్, రబ్బర్ బూట్లవంటివి) అనుసరించాలి.
- కోవిడ్ - 19 మహమ్మారి వ్యాపించి ఉన్నప్పుడు, ఆరోగ్య సంరక్షణ కేంద్రాలలో శుద్ధిచేసిన మురుగు నీటి పునర్వినియోగాన్ని నివారించాలి.

## అనుసరించకూడనివి :-

- కోవిడ్ - 19 వ్యర్థాలను ఏ ఇతర వ్యర్థాలతో కలపకూడదు.
- తగినంత వ్యక్తిగత రక్షణ ఏర్పాట్లు లేకుండా (పిపిఇ) కోవిడ్ - 19 వ్యర్థాల దగ్గరకు వెళ్లకూడదు.
- కోవిడ్ - 19 వ్యర్థాలను 24 గంటలకు మించి నిల్వ ఉంచకూడదు.
- అనారోగ్య లక్షణాలున్న ఏ ఒక్క కార్మికుడినీ విధి నిర్వహణకు అనుమతించరాదు.

ఈ సూచనలు ప్రధానంగా ఆరోగ్య సంరక్షణ కేంద్రాలు, ఉమ్మడి జీవ వైద్య వ్యర్థాల శుద్ధి కేంద్రాలకు ఉద్దేశించినవే అయినా, ప్రస్తుతం వ్యాపించి ఉన్న మహమ్మారిని నియంత్రించడానికి, కోవిడ్ - 19 వ్యర్థాలను నిర్మూలించడంలో సాధారణ ప్రజానీకంతోసహా భాగస్వామ్య పక్షాల వారందరూ పైన చెప్పిన మార్గదర్శకాలను అనుసరించాల్సింగా కోరుతున్నాం. కేంద్ర కాలుష్య నివారణ మండలి మార్గదర్శకాలు www.tspcb.cgg.gov.in వెబ్ సైట్ లో అందుబాటులో ఉన్నాయి. హెల్ప్ లైన్ నం.1074 (టోల్ ఫ్రీ)

(సం.)

**శ్రీమతి నీతూ కుమారి ప్రసాద్, ఐఎఎస్**

సభ్య కార్యదర్శి